# క్రియలులేని విశ్వాసము నిష్ప్రయోజనము

## Faith Without Deeds is Useless

**వాక్యభాగము:** యాకోబు 2:14-26.

I. మొదటి అధ్యాయము యొక్క పునర్వీక్షణం. ఈ చార్టు, విశ్వాస పరీక్ష అభ్యాసములో విజయాలు మరియు ఓటములను గూర్చినది.

| | **విజయాలు** | | **ఓటములు** |
|---|---|---|---|
| 1:2-4 | విశ్వాసపరీక్ష ఓర్పును- పుట్టిస్తుంది. ఓర్పు యొక్క క్రియ: అనుభవయోగ్యమైన మరియు సంపూర్ణమైన వ్యక్తి | 1:13-15 | విశ్వాస పరీక్షలో ఓడి పోవుటకు క్రైస్తవుల చెడు కోర్కెలే కారణము |
| 1:5-9 | పై నుండి వచ్చు జ్ఞానము | 1:7 | ద్విమనస్కులు, అస్థిరులు |
| 1:10, 11 | అర్హతలో సమానత్వము, భేదము అవసరమని ఎంచుము | 2:4 | వివక్ష దురాలోచనలతో తీర్పు తీర్చుట |
| 1:12 | జీవకిరీటము | 1:11 | వాడిపోయే లోక మహిమ |
| 1:13-15 | విశ్వాసము ద్వారా దేవునికి దగ్గరగా నడచుట. దేవుడు కీడు విషయమై శోధింపబడ నేరడని వారు అర్థం చేసి కొన్నారు; కాబట్టి వారి "విశ్వాస పరీక్ష" ఓర్పును పుట్టించకపోతే, సమస్య లోపల ఉందని వారికి అర్థమవుతుంది. | | దేవుని నుండి దూరంగా లాగివేసింది లోకమునకు స్నేహితుడయ్యాడు, 4:4 వారి శోధన మరియు దురాశ గర్భము ధరించి పాపమును కనును. పాపము నిలిచిఉంటే ఆత్మీయ మరణం సంభవిస్తుంది. |
| 1:16-18 | క్రైస్తవులు దేవుని సృష్టిలో ప్రథమ ఫలాలు. వారు విశ్వాసముతో కలసిన దేవుని వాక్యము ద్వారా పుట్టారు. వారు తాము సృజింపబడిన పద్ధతికి తగిన పరిపూర్ణ బహుమానాలు దేవుని యొద్ద నుండి పొందుతారు. | 5:19, 20 | క్రైస్తవుడు, అతడు/ఆమె విశ్వాసము ద్వారా నడచుట మానినప్పుడు కృప నుండి తొలగిపోతారు. |
| 1:19-21 | ఓర్పు: వినుటకు వేగిరపాటు, మాట్లాడుటకు నిదానం, కోప పడుటకు నిదానం, వారి హృదయాలలో మనస్సులలో దేవుని వాక్యము నాటబడినది. హెబ్రీ. 8:10 వారి ప్రవర్తన దేవుని సంతోషపరుస్తుంది. | | కోపపడే క్రైస్తవులు దేవుని నీతిని నెరవేర్చరు. వారు నైతిక మురికిని మరియు చెడును విడిచిపెట్టరు కనుక వారి ఆత్మీయ అభివృద్ధి తప్పిపోతుంది. |
| 1:22-25 | క్రైస్తవుడు, అతడు/ఆమె వారి జీవితములో సంతోషముగా ఉన్నవారు, వారు అభివృద్ధి చెందుటకు ఎలా సృజింపబడ్డారో ఎరిగి యేసు బోధలయందు విశ్వాస ముంచిన క్రైస్తవులు అవుతారు. వారు "వారు"గా ఎలా గుర్తింపుపొందు తారనునదే యేసు బోధలు. ఎఫెసీ. 4:22-24; గలతీ. 4:19. | | వారు దేవుని పిల్లలు, వారు దేవుని వాక్యము చదువుతారు, అయితే అది వారి అంతరంగ-గుర్తింపు కానేరదు. చూడు రోమా 8:16; గలతీ. 4:6 |
| 1:26, 27 | దేవుని యెడల భక్తి ప్రయోజన కరమైనది. పవిత్రత (pure) (గ్రీకు katharos= శుద్ధి చేయుబడి) మరియు మాలీన్యము అంటకుండ (undefiled) (amiantos) అవసరతలో ఉన్నవారి పట్ల దు:ఖపడి దయచూపించాలి. నోటికి కళ్ళెము పెట్టుకొని, లోక మాలిన్యము అంట కుండ చూచుకోవాలి. | | పైన చెప్పిన గుణలక్షణాలను ఒకటిగా చేయు భక్తి- "ప్రస్తుత జీవితములోను రాబోవు జీవితములో కూడ" సంతోషాన్ని పుట్టించుటలో తప్పిపోతుంది (1 తిమోతి 4:8) నోరు హృదయము, మనస్సును తెలుపుతుంది (3:9-12). |

**II. సంగ్రహము:**

1. క్రైస్తవుని విశ్వాసము వినుట ద్వారా అభివృద్ధి చెందుతుంది. -వినుట మరల - దేవుని వాక్యమైయుండాలి. దేవుని వాక్యములో మనమెదుర్కొన్న వాటి నుండి మన క్రొత్త "విశ్వాసపు గుర్తింపును" రూపొందించుకొవాలని యాకోబు మనకు చెప్పాడు. మన నిజగుర్తింపు మన ప్రవర్తన ద్వారా తెలియపరచ బడుతుంది (1:22-25).
2. ఓర్పు అభివృద్ధి చెందుట కొరకు క్రైస్తవుని విశ్వాసము పరీక్షింపబడుతుంది; కాబట్టి, దృఢమైన శీలం కలిగి ఉంటాము(1:2-4). "అపక్వమైన" విశ్వాసము (కేవలం దేవుని వాక్యము వినుట నుండి వచ్చేది) దేవుడు కోరుకొనేది కాదు. దేవుని ద్వారా అబ్రాహాము విశ్వాసము "సంపూర్ణము చేయుబడినట్లు," మన విశ్వాసము సంపూర్ణమైనదైయుండాలని దేవుడు కోరుకుంటున్నాడు (మన వాక్యభాగంలో 2:22 చూడు).
3. అనుభవయోగ్యులైన ప్రజలందరు దేవుని సాధారణ దృష్టిలో రెండు వర్గాలలో ఒక దానికి చెంది ఉంటారు. మనం తప్పిపోయి, రక్షింపబడుటకు కృపా సువార్త అవసరమై యుంటుంది లేక మనమాయన సృష్టి యొక్క "ప్రథమ ఫలములము." ప్రతి క్రైస్తవుడు, దేవుని సృష్టియొక్క ప్రథమఫలాలైన అతని/ ఆమె సహోదరి సహోదరులను విలువైన వారిగా ఎంచాలి. లోక పద్ధతుల ద్వారా వారి సాంఘిక తరగతులను బట్టి మనము వారిని గౌరవించకూడదు. దేవుని దృష్టిలో అనుభవ యోగ్యులైన ప్రజలందరు "మహిమ స్వరూపియాగు ప్రభువైన యేసుక్రీస్తునందలి విశ్వాసము"లో చేరివుంటారు. ఇది కూడ మన నిరీక్షణకు ఒక కేంద్ర బిందువవుతుంది. దేవుడు మరియు ఇతరుల పట్ల తగిన చర్యను ఇది ప్రోత్సహిస్తుంది (2:1-11).
4. ఎవరైతే ప్రాధమిక అవసరతలలో ఉన్నారో, ముఖ్యంగా సంఘ సభ్యులు, వారి పట్ల క్రైస్తవుని విశ్వాసము అతని/ ఆమె ప్రవర్తనను నియంత్రిచాలి (1:26, 27).

**III. మాటను ఆలోచించుట:**

1. 14 నుండి 16 వచనాలు. ophelos అను గ్రీకు మాట నుండి "ప్రయోజ నకరము" (profit) అను మాట తర్జుమా చేయబడినది. దాని అర్థం "వృద్ధి చేయుటకు" (to in crease). "వృద్ధి చేయుట వలన ప్రయోజనమేమిటి?" అని యాకోబు అడుగుచున్నాడు. ఈ మాట 1 కొరింథీ. 15:32లో మరల తర్జుమా చేయబడినది. విశ్వాసము యొక్క పని అనుభవయోగ్యమైన క్రైస్తవుని వర్థిల్లచేయటం (1:4); కాబట్టి, క్రైస్తవుని ఆత్మీయ ఎదుగు దలలో ప్రయోజనాలు మరియు నిష్ప్రయోజనాలను గూర్చినది ఈ సంభాషణ. ఆత్మీయ ఎదుగు దలకు "సంపూర్ణ విశ్వాసము" ఎలా ప్రయోజనకరము?
2. 14. వ. వచనము. రక్షించు, గ్రీకు sozo అర్థం=అపాయము నుండి విడిపింప బడుట. ఈ మాట 1:21లో వాడబడినది, అక్కడ యాకోబు "వాక్యము నాటబడి" అని మాట్లాడు చున్నాడు. అంశము ఆత్మీయ ఎదుగుదల. మన ఆత్మల రక్షణలో ఇది ముఖ్యమైన భాగము.
3. 20. వ. వచనము. "మృతము" (dead, KJV) and "నిష్ఫలం" (useless, NIV), గ్రీకు మాట "argus." దాని అర్థం=నిష్ఫలముగా నుండుట, పనికి మాలిన లేక తిరిగివ్వని (2 పేతురు 1:8 చూడు).
4. 17, 26. వచనాలు. మృతము (dead) "nekro" నుండి తర్జుమా చేయ బడినది. అది ఫలించుటకు దానికి శక్తిలేనటువంటి స్థితిని వివరిస్తుంది. మనం తరచుగా మరణమంటె వేరుచేయుట అని చెప్పటం వినియున్నాము, కాని అది ఆ స్థితి యొక్క పాక్షిక వివరణ మాత్రమే. క్రైస్తవుడు, "నిష్ఫలుడు, ఉత్పాదకత" లేనప్పుడు మృతుడే (2 పేతురు 1:8).
5. 20. వ. వచనము. వ్యర్థుడా (vain, KJV) మూర్ఖుడా (foolish, NIV) గ్రీకు "Kenos" అర్థం=గుణములో శూన్యము.
6. 19. వ. వచనము. "వణకుట" (tremble, KJV), (shudder,NIV) "phri sso" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. అర్థం= "మోటుగా నుండుట, నిక్కబొడుచు కొనుట," (shiver, shudder, or tremble కంటె అది ఎక్కువైన అర్థాన్ని ఇస్తుంది).

**IV. ఉపోద్ఘాతము: పటమును చూడండి**

క్రైస్తవుని నిరీక్షణను మనము ప్రత్యేకించి చూడకపోయినట్లయితే, అతని విశ్వా సాన్ని వివరించలేము. వ్యక్తి యొక్క విశ్వాసమైన ఆయన వాగ్దానముతో దేవుడు నిరీక్షణకు ఆత్మ సంబంధ విషయాలను సమకూరుస్తాడు. ఈ వాగ్దానాలు, వేదాంతాలు మరియు నైతికత దేవుని ఆత్మ సంబంధమైన రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారం" అవుతాయి (అపొ. కార్య. 14:27). ఇప్పుడు తెరవటం, లేక మూసి వేయటం మన చేతుల్లో ఉంది. ముందొచ్చేవి వాటికవే లోతైన ధ్యానాలు; అయినప్పటికి, యాకోబు నైతిక సూచనలు చేయుటకు ఉపయోగించిన వేదాంతాలపై చాలా తక్కువ వివరణ ఇచ్చాడు కాబట్టి సంఘం అర్థం చేసికొందని అతడనుకొన్నాడు.

క్రైస్తవ విశ్వాసం అభివృద్ధి చెందుటకు క్రిందివ్వబడినవి కఠినమైన వేదాంతాలు. మొదటి అధ్యాయములో ఉన్న దాని నుండి వాటిని అర్థం చేసికొనవచ్చును.

- మనుష్యులందరిని దేవుడు సృజించాడు (వ. 18).

- ఆయన జ్యోతిర్మయుడగు పరలోకపు తండ్రి, ఆయన నుండి "శ్రేష్టమైన మరియు సంపూర్ణమైన ప్రతివరము" వస్తాయి (వ. 17).
- ఆయన క్రైస్తవ జ్ఞానమునకు ఆధారము (వ.5).
- ఆయన వాక్యములో సత్యమును కనుగొనవచ్చును (వ.18).
- కీడుచేత ఆయన శోధింపబడనేరడు, లేక ఆయన తన పిల్లలను శోధించుటకు చెడును ఉపయోగించడు (వ.13).
- ఆయన మారనివాడు (వ.17).
- ఆయన నీతిని కోరుకొనువాడు (వ. 20).
- ఎదుగుటలో క్రైస్తవులకు స్వేచ్ఛనిచ్చు జీవిత సూత్రాలను దేవుడు ఇస్తాడు. దేవుని పిల్లలముగా అభివృద్ధి చెందుటకు మనము సృజింపబడిన పద్ధతిని, మన స్వభావమును ఈ ధర్మాలు వివరిస్తాయి. (వ. 12, 25).

మొదటి అధ్యాయములో మరియు 2:4లో క్రైస్తవులకు దేవుడు వాగ్దానము చేసిన దాని యొక్క సంగ్రహము క్రిందివ్వబడినది.

- లోకములో అనుభవ యోగ్యులైన ప్రజలకు దేవుడు ఒక వాగ్దానాన్ని చేశాడు. వారు నూతన జన్మ పొందవచ్చును (1:18).
- విశ్వాసులైన క్రైస్తవులు, మనము జీవకిరీటము పొందవచ్చును (1:12).
- విశ్వాసముతో అడిగే క్రైస్తవులకు దేవుడు జ్ఞానాన్ని వాగ్దానం చేశాడు (1:5).
- విశ్వాస ప్రభావితమైన మన ప్రవర్తన యొక్క ఫలితం సంతోషము (1:25).
- విశ్వాసులైన క్రైస్తవులు దేవుని రాజ్యము స్వతంత్రించుకొందురను వాగ్దానము కలిగియున్నారు (2:5).

వాగ్దానములు మన గతానికి సంబంధించినవి. ఈ గంటలో-ఈ సమయములో ఈ అంశానికి ముందు ఆ వాగ్దానాలు మన కొరకు చేయబడినవి. నిరీక్షణ, విశ్వాస నిర్వచనము యొక్క భాగము. మానవులు తలంపుతో నింపబడియున్నారు గనుక నిరీక్షణ సాధ్యము, మనమేమైయుంటామని దేవుడు చెప్పాడో అలా ఉండుటకు మనం ఊహించవచ్చును. వాగ్దానములోని నిరీక్షణ మన భవిష్యత్తునకు సంబంధించినది మరియు మన ప్రస్తుత దైనందిన జీవితాలను అది బలపరుస్తుంది. మన ప్రస్తుత జీవితాలకు క్రైస్తవుల విశ్వాసము ఆధారాన్ని కలుగజేస్తుంది. దేవుని వాగ్దానములు నెరవేరక ముందు అది వాటికి సారాన్ని ఇస్తుంది; అనగా, వాగ్దానము చేయబడినది మన విశ్వాసముతో కలిసి, క్రైస్తవుల ప్రస్తుత జీవితాలలో విలువైన పద్ధతి అవుతుంది (హెబ్రీ. 4:1, 2). మనమున్నా రాజ్యాన్ని అది వివరిస్తుంది. వాస్తవాన్ని దృష్టించుటకు మనం దేనికైతే విలువనిస్తామో అది మన దృక్పథమును (paradigm) రూపొందిస్తుంది. ఈ విధంగా దేవుని వాగ్దానములు అధికారమిచ్చు లక్ష్యాలగాను, ప్రస్తుత ఆధారముగా కూడ ఉంటాయి. క్రైస్తవుల ప్రవర్తన యొక్క అనుభవ యోగ్యత వారి నైతిక ప్రవర్తనలో కనిపిస్తుంది.

మన సంతోషము కొరకైన దేవుని వాగ్దానము ఆయనను ప్రేమించు వారికి మాత్రమేనని, దయచేసి గమనించండి (1:12; 2:5). ఈ ఉపోద్ఘాతము యొక్క గురి సదరు బోధలు మరియు వాగ్దానములన్ని దేవుడు మానవ జాతిని సృజించిన పద్ధతిలో అనుకూలముగా ఎలా ఉన్నాయో చూపించుట. ఈ గురి నెరవేర్చబడుటకు దేవుని కుమారులముగా వ్యక్తిగతముగా అభివృద్ధి చెందుటకు మనము నేర్చుకొనే క్రమాన్ని అర్థం చేసికొనవలెను. దేవుని వాక్యము వినుట ద్వారా విశ్వాసము వస్తుంది కాబట్టి, మనమెలా నేర్చుకొంటున్నామో మనమర్థం చేసికొనవలెను (రోమా 10:17).

*క్రిందివ్వబడిన సమాచారము "యేసు ఉపమానములు" అను శీర్షికగల నా పుస్తకము లో రెండవ భాగము-నాలుగవ పాఠము-"శ్రమలు రాకముందే నీ పునాదిని నిర్మించు కొనుము" నుండి ఎత్తి వ్రాయబడినది. ఇది మత్తయి 7:24-27లో యేసు  ఉపమానము యొక్క పఠనము. యేసు ఉపమానమునందలి మొదటి వాక్యము (first sentence) నందు, సామాన్య మైన ప్రతి మానవుని యందు ఉండు మూడు అంతర్లీన సహజ అభ్యసనస్థాయి (three inherent learning stages) లను ఎట్లు యేసు తాకెనో (స్పర్శించెనో) దయచేసి గమనింపుము. "నా మాటలు విని" అని ఆయన చెప్పినప్పుడు యేసు తన మొదటి (అభ్యసనస్థాయి) స్పష్టముగా తెలియజేసెను. ఈ స్థాయిలో ఆయన మాటలను మన జ్ఞాపకములోనికి స్వీకరింతుము మరియు ఒక అర్థవంతమైన వాక్యము (statement) నందు మనము తిరిగి చెప్పగలగు స్థానమునకు వాటిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నింతుము (గ్రాహ్య అభ్యసనము) (cognitive learning).*

*"నా యొద్దకు వచ్చి... ప్రతివాడును" అని యేసు చెప్పినప్పుడు, "జీవాధిపతి" (అపొ. కార్య. 3:15) గా ఆయనయందు మనము విశ్వాసముంచవలసిన అవసరత అన్నింటి కంటే ముందుగా యున్నదని ఆయన చెప్పుచుండవచ్చును. యేసు ద్వారా సమస్తమును సృష్టింపబడెనని ఆయనయందు విశ్వాసముంచుట మనము నేర్చుకొనుకపోతే జీవమును గూర్చిన ఆయన బోధలయందు విశ్వాసముంచగల శక్తిని కలిగియుండము (హెబ్రీ. 1:1-3). విశ్వాసము మనము ఇష్టపూర్వకముగా నేర్చుకొను (అభ్యసించు) స్థాయి యందు వృద్ధిచెందును (affective learning).*

*మనము వాటిని అనుసరించి ప్రవర్తించుట నేర్చుకొనినప్పుడు మనము మూడవ అభ్యసన చర్య (learning exercise) ను (ప్రవర్తించుట) పూర్తిచేసితిమి. మనము ఎంచుకొనిన ప్రవర్తనను (selective behavior) ఆచరింతుమని యేసు చెప్పుచున్న దాని యొక్క అర్థము కాదు. అలవాటులకు*

*మరియు ఎంచుకొను ప్రవర్తనకు (habits and selective behavior) వ్యత్యాసము కలదు. ఆయన యొక్క అర్థము, మనము ఆయన యొక్క బోధలను అర్థము చేసికొనెదము (cognitive) మరియు విశ్వసింతుము (affective) మన యొక్క అలవాటుగా చేసికొందుము (స్వభావము) (behavior). మన విశ్వాసము మన యొక్క అలవాట్లచే (క్రియలచే) వెల్లడి చేయబడునని యాకోబు చెప్పెను (యాకోబు 2:18). యేసు శిష్యుడుగా క్రైస్తవ అభ్యాసం (Christian learning) ఈ మూడు స్థాయిలలో కూడియున్నది. లేదా అలా కాకపోయినట్లయితే ఏది లేదు.*

పది ఆజ్ఞలు మరియు ధర్మశాస్త్రములోని ఇతర విషయాలు ఇశ్రాయేలీయుల జీవితాలలో ఎలా నెరవేరుతాయో, యేసు ఈ ఉపమానాలను ఉపయోగించి వారికి  బోధించినప్పుడు యాకోబు కూడా అక్కడ ఉండి ఉండవచ్చును (మత్తయి 5:17; రోమా 8:1-4). "కొండ మీద ప్రసంగమని" సాధారణంగా మనమెరిగిన యేసు ప్రసంగము యొక్క చివరిభాగములో మత్తయి ఈ ఉపమానాన్ని ఉంచాడు. ఈ సందేశం యొక్క కూర్పునే యాకోబు "స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమము" అని పిలిచాడు (1:25). క్రైస్తవులు ఈ చట్టాన్ని విని అది చెప్పినట్లు చేస్తుండగా, దేవుని వాక్యము మన హృదయములలో, మనస్సులలో నాటబడుతుంది. ఇదే క్రొత్త నిబంధన యొక్క ఆత్మీయ ఎదుగుదల భాగము. క్రైస్తవులు, మన బాప్తిస్మమునకు ముందు మారు మనస్సు పొందుటలో క్రొత్తనిబంధనను అంగీకరించాము మరియు మనము నీతి మంతులముగా తీర్చబడుటలో ఎడతెగకుండ దానిని అంగీకరిస్తూనే ఉంటాము.

**V. పాఠము:** మనము, "స్వాతంత్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పుపొంద బోవు" చున్నాము (2:12). యాకోబు "ఆలోచనా సరళి" ఈ పాఠము కొరకైన లేఖన భాగములోని చివరి తీర్పు అను అంశము నుండి  మనలను, "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము?" 2:14 అను ప్రశ్నకు కదిలిస్తుంది. ఇది అలంకారిక ప్రశ్న. అతని పత్రిక నందుకొన్న గ్రహీతలు క్రొత్త నిబంధనను గురించి మరియు క్రైస్తవ తర్భీతు యొక్క మూడు అభ్యాసములను గూర్చి ఆలోచించి సరైన జవాబునకు రాగలరని యాకోబు ఆలోచించాడు. అయినప్పటికి, ఒక వేళ వారలా చేయుటలో తప్పిపోయిన పక్షమున, సరైన జవాబు "ఆలోచించుటకు," "వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొన గోరుచున్నావా?" 2:20 అను ప్రశ్న అడుగుట ద్వారా వారికి సహాయం చేసినాడు.

కాబట్టి, మనము ఈ పాఠము కొరకైన వాక్యభాగము యొక్క ధ్యాములోనికి ప్రవేశించుచుండగా "తీర్పుదినముతో" పాటు యాకోబు పరిచయం చేసిన-ఇతర అంశాలను కూడ మన మనస్సులో ఉంచుకొన నపేక్షించాలి. తీర్పును గూర్చి మనం మనస్సులో ఉంచుకొనవలసినదేమంటే, క్రైస్తవుల క్రియలను గూర్చి యాకోబు పరిచ యము చేసిన అంశము. అతడు పరిచయం చేసిన మరొక అంశమిది, అయితే అతడు దానిని సవివరముగా విశదీకరించలేదు. క్రైస్తవుల తీర్పునకు ఆధారమైన దానిని గూర్చి గ్రహీతలకు ఏమి తెలుసో దానిని మనం తెలిసికొనవలసిన అవసరంఉంది. ఈ వాక్య భాగాన్ని సరిగా చదువుటకు, ఇప్పుడు మరియు తీర్పు దినమున "పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానిని తీర్పు తీర్చువాడు తండ్రి" 1 పేతురు 1:17, ఆ తీర్పు ఎలా తీరుస్తాడో మనము తెలిసికొనవలసిన అవసరం ఉంది.

యేసు "గొఱ్ఱెలు, మేకలను (మత్తయి 25:31-46) గూర్చి బోధించటం గ్రహీతలకు తెలుసు. మొదటి శతాబ్దములో సంఘము, యేసు ఉపమానములో గొఱ్ఱెలలాగా వారు గుర్తింపబడినట్లయితే, వారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొంటారని బోధింప బడ్డారు. గొఱ్ఱెలు, ఇతరులకు సహాయం చేస్తాయి. మాట్లాడుటకు మరియు దయాళుత్వముతో క్రియజరిగించుటకు, (ఒకవేళ విధవరాండ్రు, దిక్కులేని పిల్లలకు) (1:27; 2:12; మత్తయి 5:7), వారిలో దయాళుత్వపు వైఖరులు అభివృద్ధి పరచుటకు, దేవుని అభ్యాసములలో వారి విశ్వాసము వారిని శక్తివంతులను చేస్తుంది. "కనికరము తీర్పును మించి అతిశయపడును" కనికరము గల క్రైస్తవులు తీర్పు దినమున కనికరమును ఎదురు చూడవచ్చును. ఇప్పుడు కృప "క్రీస్తునందు"న్నది. అనేక మంది ప్రజలు ఆశ్చర్య పోవునట్లు మన తీర్పు దినమున క్రైస్తవుల **క్రియలు** ప్రధాన అంశముగా ఉంటాయి.

వారి క్రియలు తీర్పు తీర్చబడతాయని యేసు యూదులకు బోధించాడు (యోహాను 5:28-30). పౌలు కూడ కొరింథులో నున్న దేవుని సంఘమునకు(2 కొరింథీ. 5:10). ఈ సత్యాన్ని బోధించాడు. యాకోబు మన విశ్వాసమునకు మరియు మన క్రియలకు మధ్య సంబంధాన్ని ఏర్పాటు చేశాడు. తీర్పు దినమున "జీవకిరీటమును, మరియు మన దేవుని రాజ్యము యొక్క స్వాస్థ్యమును" పొందుటకు ఎలా సిద్ధపడాలో అర్థము చేసికొనుటకు యాకోబు మనకు సహాయంచేస్తున్నాడు (1:12; 2:5). ఈ వాక్య భాగములో అతడు మన విశ్వాసము మరియు మన క్రియల మధ్య సంబంధ మును కలుపుచున్నాడు. మనం నేర్చుకొను సామర్థ్యాలను దేవుడెలా సృజించాడో మనం అర్థం చేసికొనవలసిన అవసరం ఉంది. దయచేసి పైన ఎత్తి వ్రాయబడిన భాగమును పునరా లోచించండి. మన తీర్పునకు క్రియలు "క్రింది వరస"లో ఉంటాయి.

"విశ్వాసులైన క్రైస్తవుల యొక్క ఎలాంటి విశ్వాసం ఇప్పుడు మరియు తీర్పు దినమున రక్షిస్తుందో" అర్థము చేసికొనుటకు యాకోబు మనకు సహాయం చేస్తున్నాడు. అదే సమయములో, మన విశ్వాసము మన నీతికి ఆనవాలు అయినప్పుడు క్రైస్తవులు అనుభవించు కృపను గూర్చి అతడు బోధించాడు. కృపద్వారానే, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి మనకు "శ్రేష్టమై మరియు సంపూర్ణమైన" ఇతర వరాలు వస్తాయి (రోమా 5:21). మంచి క్రియలు అంటె దేవుని నిర్వచనం ప్రకారము ఇప్పుడు మనమున్న స్థితిలో మంచి క్రియలతో సిద్ధపడిన క్రైస్తవులు "పరలోక స్థలములో క్రీస్తుతో" కూర్చుంటారు (తీతు. 2:11-14). మన మంచి క్రియలు దేవుని నీతితో ఒకే వరుసలో ఉండాలి (రోమా 6:16-23).

దయచేసి రోమా 4:1-3 మరియు యాకోబు 2:20-24 చదవండి. బైబిలు వ్యాఖ్యాన సూత్రాల ఆయుధములను ఉపయోగించుట ద్వారా, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను గూర్చి చెప్పబడిన వాక్యాలు ఎలా అనుగుణ్యముగా ఉన్నాయో మనం అర్థం చేసికొనవచ్చును. ఈ పని (assignment) ఒప్పించు అభ్యా సముగా ఇవ్వబడినది. మనము చదువుతున్న లేఖనము యొక్క పరిమాణమును అర్థము చేసికొనుటకు చూచుచుండగా, సందర్భమును తెలిసికొను ప్రాముఖ్యతను గూర్చి అది మనలను ఒప్పించవలెను.

**VI. చర్చ కొరకైన ప్రశ్నలు, అంశాలు:**

1. మనకు నియమింపబడిన గ్రంథ పరిమాణమునకు గత ఆలోచనల నుండి అవస్థాంతరము పొందు (transitional) వాక్యముగా యాకోబు చెప్పిన "కనికరము తీర్పును మించి అతిశయించును" (NIV) లేక "కనికరము తీర్పును మించి సంతోషించును" (KJV), అను మాట ఎలా సహాయపడుతుంది? W. E. Vine (గ్రీకు డిక్షనరీ) ఈ వాక్యాన్ని ఇలా నిర్వచిస్తుంది: "తీర్పు కంటె మేలైనదిగా కనికరము అతిశయిస్తుంది" (చూడు యాకోబు 2:13).
2. యాకోబు 1:22-25 పునరాలోచించండి. ఈ వాక్య భాగములోని అంశము క్రైస్తవ గుర్తింపును కలిగియున్నట్లయితే, సజీవ విశ్వాసము కలిగిన క్రైస్తవుని యొక్క "ఆత్మ" (self) కు ప్రయోజనకరమైన దేమిటి? యాకోబు 2:14.
3. విశ్వాసము యొక్క పైన చెప్పబడిన మాదిరి నుండి ఎవరు ప్రయోజనం పొందారు? (15, 16 వచనము) ఈ దృశ్యములో దేవుడు మరియు దాత ఎలా చేరియున్నారు? (2 కొరింథీ. 9:12-15 చూడు).
4. "అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?" అను యాకోబు ప్రశ్నను గూర్చి చర్చించదగు ఉద్దేశమేమి? అతడు తీర్పు దినమును గూర్చియే మాట్లాడుచున్నాడా లేక అంతకంటె ఎక్కువేమైనా ఉందా? ఉంటే అదేమిటి? (వ. 14).
5. 17.వ. వచనములో, మనము ఏదో ఒకటి చేయాలనేది దేవునిచిత్తము, ఆ పరిస్థితికి స్పందిస్తూ అక్కడేమి క్రియలు చేయబడలేదని యాకోబు క్రైస్తవ విశ్వాస స్థితిని వివరిస్తు న్నాడు. ఈ విషయములో విశ్వాసము కేవలం మతసంబంధమైన మాట. ఈ సహోదరుని లేక సహోదరి యొక్క విశ్వాసము బహు బలహీనం, "క్రియ చేయుటకు మరియు ప్రవర్తించుటకు" అది కదలింపబడుట లేదు (యాకోబు 2:12). నీతికార్యముతో జత కూడిన విశ్వాసము గల క్రైస్తవుని వ్యక్తిగత ఆత్మీయ అభివృద్ధిని వివరించుము.
6. సజీవ విశ్వాసము యొక్క "నాకు చూపించు" మూల వస్తువు ఏమిటి? (వ. 18).
7. మృత విశ్వాసము యొక్క "చూపించలేదు" అనునదేమిటి?
8. ఈ పాఠము కొరకైన పైన చెప్పిన ఈ వాక్య భాగపు ధ్యానము మరియు 1 కొరింథీ. 13:1-3 ధ్యానము నుండి, క్రైస్తవుని యొక్క విశ్వాసము అతని/ఆమె శీలము మరియు వ్యక్తిత్వమునకు ఎలా సంబంధము కలిగిఉందో మనకు తెలుసు. మన క్రియలు విశ్వాసము ద్వారా ఎలా ప్రోత్సాహింపబడతాయో మనము చూశాము. విశ్వాసము మానవ స్వాభావికమైనది, అది హృదయ స్థానములో నేర్చుకొంటుండగా అభివృద్ధి చెందుతుంది. మనస్సులో నేర్చుకొన్నప్పుడు నమ్మకం అభివృద్ధి చెందుతుంది. దేవుని గూర్చి నమ్ముట దేవుని యందు విశ్వాసము కలిగియుండుట మధ్య వ్యత్యాసమును ఒకడెట్లు వివరించ గలడు? అతను లేక ఆమె క్రియల ద్వారా విశ్వాసము చూపించు క్రైస్తవుని శీలము మరియు దేవుడు ఒక్కడే అనినమ్మే దయ్యము యొక్క శీలమును పోల్చిచెప్పుము. ఈ ప్రశ్నల యొక్క జవాబు 19. వ. వచనమును అర్థము చేసికొనుటకు మనకు సహాయ పడుతుంది.
9. ఇస్సాకు ద్వారా అనేక జనములకు తండ్రి వగుదువని దేవుడు చేసిన వాగ్దానమును అబ్రాహాము నమ్మాడు (అది. 17:5, 15, 16). చనిపోయిన వారిని దేవుడు తిరిగి లేపుతాడని కూడ అతడు నమ్మాడు (రోమా 4:17, 21). దేవుడు అబ్రాహాము విశ్వాసమును ఎలా సంపూర్ణం చేశాడు? (వ22). అబ్రాహాము శీలమును గూర్చి అతడు ఇస్సాకును చంపుటకు కత్తి ఎత్తక ముందు చెప్పబడని విషయం ఇప్పుడేమి చెప్పబడినది? (చూడు ఆది. 22:12, 15-18; యాకోబు 2:21-23).
10. గ్రహీతలను ప్రశ్నలు అడుగుటలో యాకోబు సాహిత్య ఆయుధమును ఉపయోగించుటకు ఎంత ఎక్కువగా ఆధారపడ్డాడో దయచేసి గమనించండి. విశ్వాస అంశమునకు సంబం ధించి, వారి మరియు మన ఆలోచించ గల సామర్థ్యమును అతడు ఆశిస్తున్నట్లు మనకు తెలుసు. ప్రజల ఆలోచనా శక్తికి ఏదో ఒకటి అందించాలని యాకోబునకు తెలుసు. ప్రజల ఆలోచన శక్తికి ఏదో ఒకటి అందించాలని యాకోబు అబ్రాహాము కథను ఎలా ఉపయోగించాడు? (20-26 వచనాలు)
11. భూమి యొక్క పదార్థము నుండి దేవుడు శరీరాన్ని రూపించాడు. అతనిలోనికి జీవాత్మను ఊదాడు. అతడు జీవాత్మ అయ్యాడు (ఆది. 2:7). మొదటి జీవాత్మకు దేవుడు "ఆదాము" అని పేరు పెట్టాడు. దేవుని నుండి వచ్చిన ఆత్మలకు సహాయపడుటకు మన దేహములు సరిగా పని చేయనప్పుడు, మానవుల మరణం సంభవిస్తుంది (యాకోబు 2:26). దేవుడు

సృజించిన మనుష్యులలో మరియు ఇతర జీవులన్నింటిలో గొప్ప వ్యత్యాసం ఏమిటి?

తరువాతి పాఠము మరికొంత వ్యాఖ్యానము జతచేయబడిన ఈ పాఠము యొక్క పున రాలోచన.